

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
బుధవారం 24 జూలై 2024 పేజీలు 8


# అధికారం ఉందని...
# కాంగ్రెస్ అరాచకాలు

- టేక్మాల్ మండలం షాబాద్ తండా లో పట్టాలున్న గిరిజనులపై దాడి
- పోలీసులు కండువాలు లేని కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారు
- బిఆర్ఎస్ శ్రేణులపై కేసులు పెడుతామంటూ బెదిరిస్తున్నారు
- సర్వే చేసి బాధితులకి న్యాయం చేయాలి
- దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి విజ్ఞప్తి
- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- మెదక్ ప్రభుత్వ హస్పిటల్ లో చికిత్స పొందుతున్న గిరిజనును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; అందోల్ నియోజకవర్గం లో అధికారం ఉందని కాంగ్రెస్ శ్రేణులు అరాచకాలకు పాల్పడుతున్నారని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ విమర్శించారు.టేక్మాల్ మండలం షాబాద్ తండా లోని సర్వే నంబర్ 86లో 360 ఎకరాల భూమి ఉందని దింట్లో 150 ఎకరాల్లో పెట్టాలివ్వగా మిగితా భూమిని గిరిజనలు సాగుచేసుకుంటున్నారన్నారు.సాగు చేసుకుంటున్న రైతులపై కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు దౌర్జన్యానికి పాల్పడి గిరిజనులపై దాడి చేశారన్నారు. బాధితులతో కలిసి మంగళవారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు.అనంతరం చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ అధికార పార్టీ నేతల దాడిలో గిరిజనులు ప్రాణాపాయ స్థితిలో మెదక్ ప్రభుత్వ హాస్పిటల్ లో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడిలో బుజ్జి,యమున, ప్రమీల లు తీవ్రంగా గాయపడి అవస్థలు పడుతున్నారని ఆరోపించారు.భూమిని అక్రమంగా ఆక్రమించే ప్రయత్నం చేస్తుంటే అడ్డుకున్న వారిపై దాడులకు పాల్పడి హత్యాయత్నం కు పాల్పడటం ఎంత వరకు సమంజసమన్నారు.ఇంత జరిగిన నిందితులపై చర్యలు తీసు కోకుండా బిఆర్ఎస్ శ్రేణులపైనే కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. మంత్రి దామోదర్ అండతో కాంగ్రెస్ శ్రేణులు విర్రవిగుతున్నారని విమర్శించారు.అందోల్ నియోజకవర్గం లో పోలీసులు కండువాలు లేని కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.బిఆర్ఎస్ శ్రేణులపై కేసులు పెడుతామంటూ పోలీసులు బెదిరిస్తున్నారని విమర్శించారు.భూ తగాదాలుంటే సర్వే చేసి బాధితులకి న్యాయం చేయాల్సింది పోయి అధికార పార్టీకి చెందిన వారికి పోలీసులు సహకరిస్తున్నారని ఆరోపించారు.

వివరాలు 2లో

# వన మహోత్సవం

వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలి.

అటవీశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి. ;. వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలని అటవీశాఖ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను జిల్లా కలెక్టరు క్రాంతి వల్లూరు.ఆదేశించారు.మంగళవారం జిల్లాలోని జోగిపేట మండలం సంగుపేట గ్రామంలోని వ్యవసాయ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జిల్లాకలెక్టర్ మొక్కలను నాటారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 75 వ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్నందున సమయం వృధా కాకుండా జిల్లాకు కేటాయించిన నూరుశాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా అటవీశాఖ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. అవెన్యూ ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేన్, ప్రభుత్వ సంస్థలలో మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కోసం ఉపయోగపడే విధంగా మునగ, చింతపండు, కరివేపాకు తదితర మొక్కలు నాటాలని, రైతులకు కావలసిన ఉద్యానవన పండ్ల తోటలకు సంబంధించి రైతులకు కావలసిన మొక్కలు నాటించాలని సూచించారు. వన మహోత్సంలో పెద్ద మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్క బ్రతికే విధంగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, జియో ట్యాగింగ్ చేపట్టాలని ఆదేశించారు. నర్సరీల పరిరక్షణ ముఖ్యమని, నర్సరీలలో కలుపు రాకుండా చూడాలని,

వివరాలు 2లో

# ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యార్థులను చేర్పించండి

- ప్రైయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి



వివరాలు 2లో

# రుణమాఫీ వచ్చిన రైతుల నుండి ఫిక్స్ డిపాజిట్లు చేయటం సరికాదు

- మాఫీ అయిన రైతులకు మొత్తం డబ్బులు ఇవ్వాలి
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



వివరాలు 4లో

# అధికారం ఉందని... కాంగ్రెస్ అరాచకాలు



మొదటిపేజీ తరువాయి...

పోలీసులు వాస్తవ విషయాలు తెలుసుకొని న్యాయం చేయాలనీ అయన కోరారు. అనంతరం మెదక్ జిల్లా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గిరిజన మహిళలను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అయన వెంట టేక్మాల్ ఎంపిపి స్వప్న రవి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల వీరన్న ఎస్సీ, ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు మహేందర్ తోపాటు షాబాద్ తండా గిరిజనలు పాల్గొన్నారు.

# వన మహోత్సవం



మొదటిపేజీ తరువాయి...

షిఫ్టింగ్ గ్రేడింగ్ నిర్వహించాలని సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులు తరచూ మొక్కల పెరుగుదల, సంరక్షణపై తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం కళాశాల లోని ల్యాబ్ ను పరిశీలించి, విద్యార్థిణి లతో మాట్లాడారు . అమ్మాయిలు సంకల్పం తో విద్యావేత్తలుగా ఎదగాలని అన్నారు . కొత్త పరిశోధనల తో రైతులకు మేలైన వంగడాలను అందించాలని పేర్కొన్నారు . చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని క్రీడలు విద్యార్థి మానసి కోలాసానికి దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికసంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డి ఆర్ డి ఓ జ్యోతి , జిల్లా అటవీశాఖాధికారి శ్రీధర్ రావు , డిప్యూటీ డి ఆర్ డి ఓ జంగారెడ్డి , ఆర్ డి ఓ పాండు , కళాశాల ప్రిన్సుపాల్ స్పందన , ఏ పి ఏం లు , ఏ పి ఏం లు ,జిల్లా సమైక్య సభ్యులు , అటవీశాఖ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు .



# ప్రభుత్వ పాఠశాలల లోనే విద్యార్థులను చేర్పించండి

- ప్రైయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి



కోహెడ మేజర్ న్యూస్ :ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని కాచాపూర్, సోమరంపల్లి, శనిగరం గ్రామాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాలలను, అంగన్వాడి సెంటర్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులలో విద్యార్థులతో ముచ్చటించారు. ఉపాధ్యాయుల బోధన, మధ్యాహ్న భోజన పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహించడం జరుగుతుందని అందరూ శ్రద్ధగా చదివి ఫలితాల్లో 10 జిపి తెచ్చుకోవాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని జిల్లాలో వెయ్యికి పైగా పాఠశాలలో త్రాగునీరు, మరుగుదొడ్డి, విద్యుత్, కాంపౌండ్ వాల్, కిషన్ షెడ్లు మైనర్ రిపేర్లు తదితర పనులను సంపూర్ణంగా చేపట్టడం జరిగిందని అన్నారు. ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన కొన్ని ప్రభుత్వ పాఠశాలలు గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు లేక మూతపడడం ఆందోళనకరమైన విషయమని కోహెడ, అక్కన్నపేట మండలాల్లో సుమారు 15 పాఠశాలలు మూతపడ్డాయని, మూతపడడానికి గల కారణాలు తెలుసుకొని తల్లిదండ్రులను మోటివేట్ చేసి విద్యార్థులను చేర్పించి వాటిని మళ్లీ తెరవడానికి విద్యాశాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కొన్ని పాఠశాలలలో ఇప్పటికే కొంతమంది విద్యార్థులు చేర్చడం జరిగిందని నాణ్యమైన ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు, రెండు జతల యూనిఫామ్ ను అందిస్తూ క్వాలిఫైడ్ టీచర్లచే విద్యా బోధన జరుగుచున్న ప్రభుత్వ పాఠశాలలకే తమ పిల్లలను పంపించాలని సూచించారు. సోమారంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు రాకపోవడం, అంగన్వాడికి భవనం లేకపోవడంతో ప్రాథమిక పాఠశాల భవనంలో అంగన్వాడి నడిపిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా అంగన్వాడి భవన నిర్మాణానికి, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని విద్యాశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. కాచాపూర్ గ్రామంలో రెండు సంవత్సరాలుగా మూతపడిన ప్రాథమిక పాఠశాలను తిరిగి పునరుద్ధరించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో కాంప్లెక్స్ హెచ్ఎం మహమూద్, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, కమ్యూనిటీ నోబలైజర్ పద్మయ్య, పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.





# జిల్లాలో పటిష్ట ప్రణాళిక నడుమ అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందాలి

- రుణమాఫీ సమస్యలను నివృత్తి చేసుకోవడానికి ప్రతి మండల కేంద్రంలో బ్యాంకుల వద్ద వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు పగడ్బందీగా చర్యలు
- బూరుగుపల్లి ఎస్బిఐ బ్రాంచ్ వద్ద రుణమాఫీ పై రైతుల నుండి సమస్యలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్
- రుణమాఫీ అమలుపై హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పటిష్ట ప్రణాళిక నడుమ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు అమలవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సంబంధిత లీడ్ బ్యాంక్ మేనేజర్ తో కలిసి హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి ఎస్బిఐ బ్రాంచ్ వద్ద రుణమాఫీ పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బూరుగుపల్లి ఎస్బిఐ బ్రాంచ్ లో 391 అకౌంట్లు కలవని ఇప్పటివరకు 367 మంది రైతులకు రుణమాఫీ అమలైందని తెలిపారు. రైతు రుణ మాఫీ పై క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకుని తద్వారా చర్యలు చేపడుతున్నామని చెప్పారుసంబంధిత రైతులకు రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. రైతుల రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అమలు జరగాలన్నారు బకాయిలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రుణమాఫీ జరుగుతుందన్నారు. రైతులు రుణమాఫీ జరగలేదని ఎవరు ఆ ధైర్య పడవద్దని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరుగుతుందని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని బ్యాంకు మేనేజర్స్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి బూరుగుపల్లి ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ సంబంధిత వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# రైతు బీమాకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ





రామయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలోని రైతు వేదిక లో నిర్వహించిన రైతు బీమా దరఖాస్త చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 28 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి 18 నుండి 59 సంవత్సరాల్లోపు వయసు కలిగిన రైతులు అనగా 14-8-1965 నుండి 14-8-2006 కాలంలో జన్మించి ఉండాలి, రైతు బీమా పథకం కోసం దరఖాస్తు ఫారం తో పాటుగా పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డ్, మరియు నామిని ఆధార్ కార్డును జత చేయాల్సి ఉంటుంది రామయంపేట మండల వ్యాప్తంగా 696 మంది రైతులకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు రావడం జరిగింది వీరిలో 18 నుంచి 59 సంవత్సరాలు వయస్సు కలిగిన రైతులందరూ రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ తెలిపారు ఇంతకుముందు పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులు మరల దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు అదే విధంగా రైతు బీమా ఎల్ఐసిఐడి కలిగి ఉన్న రైతులు ఏమైనా సవరణలు చేసుకోదలుచుకుంటే ఈ నెల 30వ తేదీ వరకు సవరణ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది మరిన్ని వివరాలకు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారిని గాని మండల వ్యవసాయ కార్యాలయంలో గాని సంప్రదించాల్సిందిగా తెలిపారు ఈ కార్యక్రమంలో నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సతీష్ తో పటు రైతులు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పోలీస్ స్టేషన్ ను సందర్శించామన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నామన్నారు. పోలీస్ స్టేషన్ లో అన్ని వసతుల సౌకర్యాలు కలిగి ఉన్నాయని ప్రజల సమస్యలపై అనునిత్యం శ్రమించాలని సిబ్బందికి సూచించామన్నారు ఈ కార్యక్రమంలో రామాయంపేట సిఐ వెంకటరాజ గౌడ్, స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్,రైటర్ వినోద్,పోలీస్ సిబ్బంది నారాయణ, సోహెల్,నవీన్,నాగరాజు, ఆమని,తదితరులు పాల్గొన్నారు.

# కాళ్లకల్ గ్రామంలో ఆదివారం బండ్లు బోనాలు

## తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్



తూప్రాన్ మేజర్ న్యూస్ : మనోరహాబాద్ మండలం కలకల్ గ్రామంలో మంగళవారం వివిధ పార్టీ నాయకులు కుల సంఘులు గ్రామ పెద్దలు సమావేశం నిర్వహించారు, ఆదివారం గ్రామ దేవతలకు పోచమ్మ, మైసమ్మ, దుర్గమ్మ, నల్ల పోచమ్మ దేవతలకు బండ్లు, బోనాలు నిర్వహించాలని తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ అధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో మంగళవారం పార్టీలకు అతీతంగా ఏకమై ఆదివారం గ్రామ దేవతలకు బోనాలు బండ్లు నిర్వహించడం జరుగుతుందని తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ తో పాటు అన్ని పార్టీ పార్టీ నాయకులు గ్రామస్తులు కులవృత్తి వాళ్లు అందరూ సమక్షంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు,

# 11వ వార్డ్ బీరప్ప బస్తీ లో పనిచేయని బోర్లు

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు మాజీ వార్డు సభ్యులు టి.భాస్కర్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప బస్తీ లో బోర్లు పనిచేయకపోవడం తో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ వార్డు సభ్యులు భాస్కర్ అన్నారు.మంగళవారం స్థానిక ప్రజలతో కలిసి ఆయన మాట్లాడుతూ బీరప్ప బస్తీ లో బోర్లు పనిచేయకపోవడం తో స్థానిక ప్రజలు నీటి సమస్య తో ఇబ్బందులు పడుతున్నారని రోడ్లు చూస్తే దారుణంగా ఉన్నాయని ఈ విషయమై మున్సిపల్ అధికారులు కు పిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే పని చేయని బోర్లు మరమత్తులు చేయాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# సువర్ణమ్మ కుంట కట్టను కాపాడాలంటూ తూప్రాన్ ఆర్డీవోకు వినతిపత్రం



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం యావాపూర్ గ్రామ శివారులోని సుర్ణమ్మ కుంట (కుమ్మరి కుంట) సర్వే నెంబర్ 195 గల సూర్ణమ్మ కుంట విస్తీర్ణం మొత్తం 11 ఎకరాల శిఖం గాను 8.17 గుంటలు ఎఫ్ టి ఎల్ లో గా ఉనీదగా కట్టను అనుకోని ఉన్న వెంచర్లకు కలుపుకొని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కుంటకట్టను చదును చేసి ఫ్లాట్ గా మార్చి యాజమాన్యం కుంట కట్టను కొద్ది బాగాన్ని తొలగించి గోడ నిర్మాణం మొదలు పెట్టారు అది తెలిసిన గ్రామస్తులు అక్కడికి వెళ్లి అభ్యంతరం వ్యక్తపరిచినప్పటికీ నిర్మాణం పనులు కొనసాగిస్తూనే ఉనీది ఇట్టి విషయాన్ని తూప్రాన్ మండల ఇరిగేషన్ అధికారులు ఏ ఈ, ఏ డి ఈ, వచ్చి కట్టను పునర్నిమించగా అసంపూర్తిగా తొలగించన గోడను పూర్తిస్థాయిలో తొలగించాలని యాజమాన్యం నిర్లక్ష్యం తో గోడను అలాగే కొనసాగిస్తున్నారు . ఇట్టి విషయం మీద స్పందింస్తు గోడ తొలగింపు తో పాటు ఎఫ్ టి ఎల్ బౌండ్రిస్ కూడ ఫిక్స్ చేయగలరని ఆర్డీవో మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో చెట్లపల్లి చెంద్రశేఖర్ , పిట్ల శేఖర్ ముదిరాజ్, కుమ్మరి నాగరాజు, యాదగిరి మాదిగ, చాకలి నవీన్, ఆర్ స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ఆషాడ మాస ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేటలోని రేణుక ఎల్లమ్మ అమ్మవారికి మంగళవారం అధిక సంఖ్యలో మహిళలు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ప్రియాంక కాలనీ వాసులతో పాటు పెద్ద శంకరంపేటలోని పట్టణ పురవీధుల గుండా భాజా భజంత్రీలతో.. శివసత్తుల నృత్యాలతో.. మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఉదయం నుండి ఆలయంలో మహిళలు అమ్మవారిని దర్శించుకొని వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.. ఆలయ ధర్మకర్త వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులందరికీ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు యువకులు, పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# గుమ్మడిదలలో భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ

గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల లో మంగళవారం ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మహిళా భక్తులు కుటుంబ సభ్యులతో పెద్ద ఎత్తున తరలివచ్చి బోనాల మొక్కులను సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు.అనంతరం అమ్మవారి ఆలయం చుట్టూ బండ్ల ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రతి ఏటా ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాల పండుగ సందర్భంగా బండ్ల ఊరేగింపు నిర్వహించడం విశేషం. బోనాల ఉత్సవాల్లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# షరతులు లేని రుణమాఫీ చేయాలి

## బిజెపి మండల కార్యవర్గ సమావేశంలో తీర్మానం



పాపన్నపేట మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తిగా చేయకుండా షరతులకు తో కూడిన రుణమాఫీ చేయడం వల్ల రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పరిణిత పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో బిజెపి కార్యవర్గ సమావేశం మండల శాఖ అధ్యక్షులు బికొండ రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. కామారెడ్డిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వాగ్దానం అమలు చేయాలన్నారు. మండలంలో రెండు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని, రామతీర్థం సమీపంలో మంజీరా పై ఉన్న వంతెన నుండి పాపన్నపేట వరకు రోడ్డునుపూర్తి చేయాలన్నారు. ఏడుపాయలలో శాశ్వత నిర్మాణలు చేపట్టాలని, పాపన్నపేట మండల కేంద్రంలో బాలికల పాఠశాలను ఏర్పాటు చేయాలని, ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంచాలని , గతంలో పట్టా ఉన్న భూములను ధరణి ద్వారా అసైన్మెంట్ గా మార్చిన విధానాన్ని తొలగించి రైతులకు రైతు రుణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు బికొండ రాములు, కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్య నారాయణ , జిల్లా కన్వీనర్ మల్లెం నారాయణ, జిల్లా బిజెపి నాయకులు నరేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, మాజీ సర్పంచులు ఇమ్మానియేల్, చంద్రన్న, బొక్కల భాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ వచ్చిన రైతుల నుండి ఫిక్స్ డిపాజిట్లు చేయటం సరికాదు

## మాఫీ అయిన రైతులకు మొత్తం డబ్బులు ఇవ్వాలి
## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



కొమురవెల్లి, మేజర్ న్యూస్ : రుణమాఫీ జరిగిన రైతుల నుండి బ్యాంక్ అధికారులు ఫిక్స్ డిపాజిట్లు చేయించడం సరికాదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంక్ ముందు రుణమాఫీ జరిగిన రైతుల నుండి బ్యాంకు అధికారులు ఫిక్స్ డిపాజిట్లు చేయించడాన్ని నిరసిస్తూ రైతులతో కలిసి ధర్నా నిర్వహించి బ్యాంక్ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ జరిగిన రైతులు బ్యాంకు లో డబ్బులు తీసుకోవడానికి వస్తే వాళ్లను బలవంత పెడుతూ బ్యాంకు అధికారులు ఫిక్స్ డిపాజిట్లు చేయించుకుంటున్నారని తెలిపారు. అప్పు మాఫీ కావడంతో పెట్టుబడుల కోసం డబ్బులు తీసుకువెళ్తున్న రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని బ్యాంక్ హెచ్చరించారు. ఎలాంటి షరతులు లేకుండా మాఫీ జరిగిన రైతులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, నాయకులు బక్కెల్లి బాలకిషన్, తాడూరి మల్లేశం, ఉల్లంపల్లి సాయిలు, నీల బిక్షపతి, ఆరుట్ల రవి, తాడూరు మహేందర్, కానుగుల రాజు, రాజేశం, నరెడ్ల నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడుతున్న క్వారీలపై చర్యలు తప్పవు

## ఆర్డీవో వసంతకుమారి
## ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలో క్వారీల యజమాన్యాలు అడ్డగోలుగ తవ్వకాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు.ఒక నిర్దిష్ట ప్రాంతానికి ప్రభుత్వ అనుమతులు పొంది, ఇష్టం వచ్చినట్లుగా తవ్వకాలను జరుపుతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా కంకర క్రషర్లు,క్వారీల యజమాన్యాలు తవ్వకాలను జరుపుతుండడంపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఫిబ్రవరి 20న అధికారులు 8 క్వారీల యజమాన్యాలకు నోటీసులు జారీ చేసి కేసులు నమోదు చేసి పెనాల్టీలు వేసిన సంగతి విధితమే.కాగా జిన్నారం మండలంలోని కంకర క్రషర్లు, క్వారీల వ్యవహారంపై ఆర్డిఓ వసంతకుమారి మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఆమె చాంబర్లో జిన్నారం మండలానికి సంబంధించిన రెవెన్యూ,ఇరిగేషన్, పి సి బి, మైనింగ్ శాఖల అధికారులు సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.జిన్నారం మండలంలో క్వారీల వ్యవహారం పై సమగ్ర వివరాలను తెలుసుకున్నారు.క్వారీల ముసుగులో యాజమాన్యాలు ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులను కొంతవరకే చెల్లించి ఇష్టారాజ్యంగా తవ్వకాలను జరుపుతున్నారని తేటతెల్లమైంది. ముఖ్యంగా జిన్నారం మండలంలోని కాజీపల్లి, రాళ్లకత్వ గ్రామాల్లో కంకర క్రషర్లు, క్వారీలు కొనసాగుతున్నాయి. యాజమాన్యాలు పెనాల్టీలు రాయాలిటీలను సక్రమంగా చెల్లించేలా చూడాలని అధికారులను ఆదేశించారు.క్వారీల యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘించి తవ్వకాలు జరిపితే తగు విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ సూచించారు.ఈ సందర్భంగా మైనింగ్ ఏడి రఘు బాబు మాట్లాడుతూ.. అక్రమాలకు పాల్పడిన క్వారీల యజమాన్యాలకు రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా జరిమానాలు విధించి వసూలు చేస్తామని స్పష్టం చేశారు.జిన్నారం తాసిల్దార్ బిక్షపతి మాట్లాడుతూ.. అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా క్వారీ తవ్వకాలను జరుపుతున్న వాటిని తనిఖీ చేసి నోటీసులు అందించడమే కాకుండా ప్రభుత్వానికి కట్టవలసిన పన్నులను కట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పటాన్చెరువు డిఎస్పి రవీందర్ రెడ్డి, మైనింగ్ ఏడి రఘుబాబు, పిసిబి అధికారి అజయ్ కుమార్, తాసిల్దార్ బిక్షపతి,ఆర్ఐ జయప్రకాష్ నారాయణ, సర్వేయర్ రామభద్రం, ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాణిజ్య వ్యాపార తాపీ మేలకు అవగాహన కార్యక్రమం





రామాయపేట మేజర్ న్యూస్ : అత్యుత్తమ కట్టడాలకు ప్రతిష్టమైన సిమెంట్ ఎంపీ బిర్లా సిమెంట్ అని ఆ కంపెనీ జిల్లా టెక్నికల్ ఆఫీసర్ భానుచందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం నిజాంపేట మండల కేంద్రంలో వాణిజ్య వ్యాపారస్తులు తాపీ మేలకు సిమెంట్ నాణ్యత వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ బిర్లా సిమెంట్ చాలా ధృత్వానికి కలిగి ఉంటుందని కట్టడాలకు త్వరగా పూర్తి అవుతాయని పర్యావరణానికి మరింత అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ పన్యాల వెంకటరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నాయిని లక్ష్మణ్, ప్రశాంత్,వేణు, భాస్కర్,అంజా గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలి

## బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం బిజెపి పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యవర్గం సమావేశం నిర్వహిస్తున్నామని. ఈ కార్యవర్గ సమావేశానికి మండల బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నిజాంపేటలో పందుల సైర్య విహారం

రామాయంపేట మేజర్ న్యూస్ నిజాంపేట మండల కేంద్రంలో పందుల తీవ్రత ఎక్కువ ఉండడం ఇండ్లలోకి రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.వర్షాకాలం సీజనల్ వ్యాధుల నేపథ్యంలో పందుల ద్వారా డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్, లాంటి విష జ్వరాలు ప్రభలే అవకాశం ఎక్కువ ఉన్నందన్నారు. ఇకనైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి పందుల బెడద నుంచి విముక్తి కల్పించేలా చూడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# పోచమ్మ బస్తీలో పర్యటించిన మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్లను, నూతనంగా నిర్మిస్తున్న ఆలయాన్ని మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బి.సంధ్యా జయపాల్ రెడ్డి,కౌన్సిలర్ బీరప్ప యాదవ్ ల తో కలిసి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని డ్రైనేజీలని, అమ్మవారి ఆలయాన్ని నాణ్యత గా నిర్మించాలని కాంట్రాక్టర్లకు సూచించారు.కాలనీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని కొలన్ బాల్ రెడ్డి స్థానికులకు భరోసా కల్పించారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు బి.సంధ్య జైపాల్ రెడ్డి, బీరప్ప యాదవ్ కాలనీవాసులు, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక వేలం రూ. 2.05 లక్షలు

## -కైవసం చేసుకున్న జి.యాదగిరి



చిన్నకోడూర్,మేజర్ న్యూస్: తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిల్వ చేయబడిన ఇసుక తహశీల్దార్ జయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం వేలం పాట నిర్వహించారు. గత ఐదు నెలల క్రితం ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 03 లారీలను పోలీసులు పట్టుకొని సీజ్ చేసి అందులోని ఇసుక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిల్వచేశారు. అట్టి నిల్వచేసిన ఇసుకను వేలం వేయగా చిన్నకోడూరు గ్రామానికి చెందిన జి.యాదగిరి రూ. 2.05 లక్షలకు వేలం పాట పాడి దక్కించుకున్నాడు. ఇసుక వేలం వేయగా వచ్చిన డబ్బును ప్రభుత్వ ఖజానా యందు జమచేయడం జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ జయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రమ్య, ఆర్ఐ హరీష్ ,సిబ్బంది కరుణాకర్, సుధాకర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# చేనేత రంగానికి రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులు ఉండాలి

- ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్మిక విభాగం ఇన్చార్జి.
- రాష్ట కార్మిక కర్రోల్ల రవి బాబు.



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గం కేంద్రంలో ఉన్న చేనేత సహకార సంస్థ లో ఉన్న చేనేత కార్మికులను ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోల్ల రవిబాబు జిల్లా నాయకులు సందర్శించి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రవిబాబు మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో చేనేత కార్మిక రంగానికి పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించాలని తద్వారా చేనేత కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ 2000 కోట్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలి నిరుద్యోగ యువతకు చేనేత కార్మికులకు ఎలాంటి రుణ నిబంధన లేని రుణ సౌకర్యం కల్పించి టెక్స్టైల్ రంగాన్ని, టెక్స్టైల్ పరిశ్రమలని పూర్తిగా పద్మశాలీలకే ఉండేలా చర్యలు తీసుకోవాలని తద్వారా పద్మశాలి నిరుద్యోగ యువతకు ఉపాధి అందించినట్టు అవుతుందని అదేవిధంగా గత ప్రభుత్వాల హయాంలో చేనేత రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల పద్మశాలీలు చేనేత కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నరాన్నారు. అనేక ఆత్మహత్యలకు ప్రభుత్వాలే కారణమయ్యాయని అందుకు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా చేనేత రంగానికి బడ్జెట్ కేటాయింపులని పెంచి వారికి నిబంధన లేని రుణ సౌకర్యాన్ని కల్పించి నైపుణ్యం గల చేనేత కార్మికులకు అందరికీ ఉపాధి అవకాశాన్ని చూపించాలి తద్వారా పరిశ్రమల స్థాపన పెరగాలన్నారు. పూర్తిగా టెక్స్టైల్ రంగాన్ని పద్మశాలీలకు ఉండేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పద్మశాలిలకి వేరే ఇతర వృత్తి లేకపోవడం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్న కారణంగా ప్రభుత్వమే పూర్తిగా వీరిని ఆదుకునేలాగా ప్రభుత్వ ఆధ్వర్యంలో పరిశ్రమలు స్థాపన జరగాలని కోరారు. చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలను ప్రభుత్వమే కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసి ప్రభుత్వమే విక్రయించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది అదేవిధంగా 50 లక్షల ఆరోగ్య భీమా ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రభుత్వమే కల్పించాలిని ధర్మ సమాజ్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పేదలకు వ్యతిరేకమైన బడ్జెట్

సిఐటీయు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి భాస్కర్




దుబ్బాక మేజర్ న్యూస్:దుబ్బాక మండలకేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో కేంద్ర బడ్జెట్ పైన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ మంగళవారం రోజున ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతరామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ తప్ప మరొకటీ కాదని విమర్శించారు.ఆహార భద్రత ,ప్రజా పంపిణీ వ్యవస్థలో బలోపేతం చేసే దిశగా ఈ బడ్జెట్ లేదని,గత బడ్జెట్ తో పోలిస్తే ఇది పూర్తిగా తగ్గిందన్నారు. దీనివలన దేశంలో ఆకలి చావులు,దారిద్ర్యం పెరిగే ప్రమాదం ఉందని అన్నారు.పేద బడుగు ,బలహీన వర్గాల ప్రజలకు పోషకాహార లోపం పెరగడానికి కారణం అవుతుందని విమర్శించారు.గ్రామీణ స్థాయిలో ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకనికి బడ్జెట్లో పూర్తిగా కోతలు పెట్టిందని,దీనివల్ల నిత్యం శ్రమ చేసుకునే కార్మికుల వలసలు పెరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.గత సంవత్సరం 44 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టిన ఈ కేంద్ర ప్రభుత్వం ఈసారి 48.21లక్షల కోట్లు కేటాయించిందని 10 శాతం పెరిగిన బడ్జెట్ గతంలో ఉన్న కేటాయింపుల పైన 10 శాతం పెరగాల్సింది పోయి ఉన్న బడ్జెట్ను తగ్గించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. గతంలో మూడు కోట్ల ఇండ్లు ఆవాస్ యోజన కింద నిర్మిస్తామని ప్రకటించి 55 వేల కోట్లు ప్రకటించి 34 వేల కోట్లు ఖర్చు మాత్రమే చేశారని అది 45 శాతం మాత్రమే ఈసారి అదే పరిస్థితి జరుగుతుందని విమర్శించారు. అంగన్వాడీలో పోషకార లోపాన్ని అధిగమించేందుకు గతంలో 21527 కోట్లు కేటాయిస్తే ఈసారి 21200 కోట్లు మాత్రమే కేటాయించడం ఈ పోషకార లోపాన్ని అధిగమించడానికి కాకుండా పోషక లోపంతో బాధపడే ప్రజల సంఖ్య పెంపుదల చేయడానికి దోహదపడుతుందని విమర్శించారు.ముఖ్యంగా విద్యా, వైద్యానికి సంబంధించిన బడ్జెట్ గతంతో పోలుస్తే ఈసారి మరింత తగ్గిందని విద్యకు గతంలో 4.1 శాతం కేటాయించిన బడ్జెట్ను ఈసారి 3.06 శాతానికి తగ్గించిందని అన్నారు. వైద్య రంగానికి కూడా విస్మరించిందన్నారు.ఈ బడ్జెట్ వలన విదేశీ పెట్టుబడుదాలను ఆహ్వానిస్తూ విదేశీ,స్వదేశీ పెట్టుబడుదారుల,లాభాల కోసం బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి తప్ప సాధారణ ప్రజానీకానీ అవసరం కోసం ఈ బడ్జెట్ కనబడలేదని విమర్శించారు. 2014లో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిన ఒక ఉద్యోగం కల్పించలేదని ఈ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఐదేళ్లలో నాలుగు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగ యువతను మరోసారి మోసం చేసే పద్ధతుల బడ్జెట్లో ప్రకటన చేయడం తప్ప మరోటి లేదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రజాసంక్షేమం కోసం సాధారణ ప్రజల సంక్షేమం కోసం రైతుల, శ్రామికుల సంక్షేమం కోసం ఈ బడ్జెట్లో మార్పులు చేయాలని బడ్జెట్ ఆ విధంగా ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేనియెడల భవిష్యత్తులో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బత్తుల రాజు ఎండి సాజిద్ మల్లేశం, మెరుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కడవేరుకు క్లస్టర్‌కు ఏఈఓ ను వెంటనే నియమించాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి




చేర్యాల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కడవేరుగు, పోతిరెడ్డిపల్లి గ్రామాల క్లస్టర్ కు ఏఈవో లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నియమించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి ఏఈఓ లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే జిల్లా వ్యవసాయ అధికారి స్పందించి వెంటనే నియమించాలని పలుమార్లు జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రాలు అందించినప్పటికీ నేటి వరకు ఏఈఓ ను నియమించలేదని వెంటనే ఏఈఓ ను నియమించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



చేర్యాల,మేజర్ న్యూస్ : పట్టణ కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు శేరి బాల నారాయణ గుప్త వానకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేర్యాల పట్టణ కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు శేరి బాల నారాయణ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా బాల నారాయణ గుప్త మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ..మలేరియా, డెంగ్యూ, చికెన గున్యా వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని తెలిపారు. నిలువ నీటిలో అబేట్ వేయాలన్నారు. ప్రజలు దోమలు కుట్టకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.జ్వరాలు వస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇండ్లలో ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటితో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. తడి, పొడి చెత్తను పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. దోమల వ్యాప్తితో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి వార్డులోని ఇంటింటికి తిరుగుతూ దోమల వ్యాప్తిపై మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అపరిశుభ్ర వాతావరణంలో బ్లీచింగ్, క్లోరైడ్ పిచికారీ చేయాలనీ మున్సిపల్ అధికారులను కోరారు.

# కస్తూర్బా పాఠశాల మురుగు నీటితో తీవ్ర ఇబ్బందులు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల నుండి వచ్చే మురుగు నీటితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మద్దూర్ గ్రామానికి ఇరుమల్ల రమేష్ అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కస్తూర్బా పాఠశాలకు వచ్చిన విలేకరులకు పలువురు ప్రజాప్రతినిధులకు తన గోడును వెల్లబోసుకున్నాడు. కస్తూర్బా పాఠశాల నుంచి వచ్చే మురుగు నీరు తమ వ్యవసాయ భూమిలోని పత్తి పంట చేనులోకి వచ్చి పత్తి పంట తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మరుగు నీరు పతి చేనులోకి రావడంతో చేనులోకి పనికి రావాలన్న కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరుగు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రతి ఏటా చెప్పినప్పటికీ పాఠశాల యాజమాన్యం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. పత్తి చేనులోకి మురుగునీరు వచ్చి ప్రతి ఏటా పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నామని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంట చేనులోకి మురుగునీరు రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ఈ సమస్యను పరిష్కరించాలని లేనియెడల కుటుంబ సభ్యులతో పాఠశాల ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని ఎం ఈ ఓ కు వినతి పత్రం అందజేసిన...

## ధర్మ స్టూడెంట్స్ యునియన్–డి ఎస్ యు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి లింగాల సురేష్

దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మండల కేంద్రంలోని పాఠశాలను కస్తూర్బా గాంధి విద్యాలయము,వసతి గృహం మూత్రశాలలు, మరుగుదొడ్లు అధునాతనంగా ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ధర్మ స్టూడెంట్స్ యూనియన్ డి ఎస్ యు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి లింగాల సురేష్ అన్నారు. దుబ్బాక లోని బాలరుల ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ లకు పక్కాభవనాలు ఏర్పాటు చేయాలన్నారు. మండల కేంద్రము లో ఉన్నటువంటి అన్ని ప్రైవేటు పాఠశాలలు అర్ టి ఈ 25% విద్యావిధానం అమలు పరచాలన్నారు. ప్రైవేటు కళాశాలలోని విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలు కళాశాలల పై చర్యలుతీసుకోవాలి కోరారు. కార్పొరేటు స్కూల్ లలో ప్రభుత్వ స్కూల్ లలో ఒకే పాఠ్యాంశ పుస్తకాలు ఉండేలా చర్యలు తీసుకోవాలనికొరారు. ప్రభుత్వనిబంధనలకుఅనుకూలంగా లేని బోధకుల చే బోధింపజేస్తున్న పాఠశాలలపై చర్యలు,తీసుకోవాలనితెలిపారు.పాఠశాలలో కళాశాలలో ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్నపాఠశాల,కళాశాలల యజమాన్యంపై,డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, బాలు రాజులు తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ల ఎన్నికల హామీలను కాంగ్రెస్ తక్షణమే నెరవేర్చాలి...

**-ఈనెల 31న ధర్నా చౌక్ లో మహా ధర్నా - ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం డిమాండ్**



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ :ఆటో మీటర్ చార్జీలు పెంచడం, సామాజిక భద్రత కోసం సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయడం, ఏడాదికి రూ. 12 వేల ఆర్థిక సహాయం వంటివి తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టో లో ఆటో డ్రైవర్లు లకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం డిమాండ్ చేసారు. హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో మంగళవారం ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో "ఆటో డ్రైవర్ల సమస్యలపై" రాష్ట్ర సదస్సు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. జమలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సునుద్దేశించి బి. వెంకటేశం మాట్లాడుతూ... ఆటోరిక్షా డ్రైవర్లు స్వయం ఉపాధి కార్మికులుగా తక్కువ ఆదాయాలతో పేదరికం మరియు ఆర్థిక అనిశ్చితితో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకు గిరికీలు దొరకక పుట గడవడం కష్టమైతుందన్నారు. దీనికి తోడు ఇంధన ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరగడం, రోడ్ టాక్స్ లు, ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసుల జరిమానాలు భరించలేక తీవ్ర ఇబ్బదులకు గురవుతున్నారని అయన అన్నారు. ఆటో కొనుగోలు చేసేందుకు అవసరమైన ఫైనాన్స్‌ను డ్రైవర్లకు రుణం ఇవ్వడానికి ప్రభుత్వ బ్యాంకులు ఇష్టపడడంలేదని, దింతో గత్యంతరం లేని పరిస్థితులలో ప్రైవేట్ ఫైనాన్సియర్ల వద్ద రుణాలు తీసుకుంటే అత్యధిక వడ్డీతో దోపిడీకి గురిచేస్తున్నారని అయన వాపోయారు. ఆటో, క్యాబ్ మీటర్ చార్జీలు పెంచాలని, రవాణారంగా కార్మికుల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలనీ, ప్రైవేట్ ఫైనాన్సియర్ల ఆగడాలు అరికట్టాలని, కొత్త ఆటో పేర్మిట్లను జారీచేయాలని, ప్రతి ఆటో కార్మికునికి ఏడాదికి రూ. 12 వేల ఆర్థిక సమయం అందించాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకరావాలని, ఆర్టీఏ, ట్రాఫిస్ పోలీసుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31 న హైదరాబాద్ ఇందిరాపార్క్, ధర్నా చౌక్ వద్ద వేలాదిమంది రవాణారంగా కార్మికులతో రాష్ట్ర వ్యాప్త భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి రవాణారంగా కార్మికులు ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలనీ బి. వెంకటేశం కోరారు. కె. జమలయ్య మాట్లాడుతూ .. ఆటో డ్రైవర్ల జీవనోపాధి, హక్కుల కోసం జరిగిన అనేక పోరాటాలలో ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ముందంజలో ఉందని అన్నారు. ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర 3 వ మహాసభలు 2024 సెప్టెంబర్, 22 మరియు 23 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ రావు, ఎండి. ఇమ్రాన్, కార్యదర్శి సామల భాస్కర్, సహాయ కార్యదర్శి కె. చందు, క్యాబ్స్ యూనియన్ రాష్ట్ర నేతలు బైరగోని రాజు గౌడ్, బి. తిరుమల్లేష్ గౌడ్, ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, యూనియన్ రాష్ట్ర నేతలు శ్రీనివాస్, సిహెచ్. జంగయ్య, బిక్షపతి యాదవ్, ఎస్. అశోక్, కృష్ణ మూర్తి, ఒమర్ ఖాన్ పాల్గొన్నారు.



కాప్రా మేజర్ న్యూస్, చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీ రోడ్ నెంబర్ వన్ లో డ్రైనేజి ఛాంబర్ ధ్వంసమై మురుగునీరు ఇళ్లలోకి చేరుతుందని కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దృష్టికి తీసుకెళ్లారు దీంతో వెంటనే స్పందించిన కార్పొరేటర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సెక్షన్ ఏఈ తో మాట్లాడి డ్రైనేజీ చాంబర్ మరమత్తు పనులను చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైనేజీ పై మీద ఉంచే చాంబర్ నాణ్యతగా లేకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి బత్తుల శ్రీకాంత్ యాదవ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## బిఫార్మసీ విద్యార్థినికి ఓరిజినల్ సర్టిఫికెట్లు ఇప్పించిన హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్



కాప్రా, మేజర్ న్యూస్.. అనారోగ్యం కారణం చేత బిఫార్మసీ కోర్సును మధ్యలోనే వదిలివేసిన సంఘవి అనే విద్యార్థినికి ఓరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాల యజమాన్యం నుంచి హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ మంగళవారం సర్టిఫికెట్లు ఇప్పించారు. వివరాల్లోకి వెళితే దమ్మాయిగూడకు చెందిన మల్లారపు సంఘవి గౌడ్ 2016 సంవత్సరంలో తీగల రామ్ రెడ్డి కళాశాలలో బిఫార్మసీ కోర్సులో చేరింది. మొదటి సంవత్సరం సెమిస్టర్ పరీక్షలు రాసిన తరువాత కొన్ని ఆకస్మిక ఆరోగ్య కారణాల చేత చదువు మధ్యలో ఆపి వేసింది. అప్పటి నుంచి ఆమెకు సంబంధించిన ఓరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు వెనక్కి తిరిగి ఇవ్వమని సదరు కాలేజీ యాజమాన్యాన్ని కోరారు. ప్రభుత్వం నుండి వారికీ రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేదన్న సాకుతో ఓరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు.దీంతో హైకోర్టు న్యాయవాది, వెన్నెల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుంకర నరేష్ తన స్వంత ఖర్చుతో కాలేజీలపై హైకోర్టులో కేసు వేశారు . దీంతో సదరు కాలేజీ యాజమాన్యం దిగి వచ్చి విద్యార్థినికి మంగళవారం ఒరిజినల్ సర్టిఫికెట్లను అప్పగించారు. ఈ సందర్భంగా విద్యార్థిని సంఘవి ఆనందం వ్యక్తం చేస్తూ సుంకర నరేష్ చేస్తున్న సేవలు ఆదర్శమని కొనియాడారు.

# మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన, ఇంధన భద్రతకు ప్రాధాన్యత

**- బడ్జెట్‌పై సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎంఏ) ప్రెసిడెంట్, సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ అఖౌరీ**



హైదరాబాద్, మేజర్ న్యూస్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి కల్పన, ఇంధన భద్రతకు ప్రాధాన్యతతో ఆర్థిక వృద్ధికి దోహదపడనుందని సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎంఏ) ప్రెసిడెంట్, సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ అఖౌరీ తెలిపారు. ప్రపంచ అనిశ్చితులు, ద్రవ్యోల్బణం నేపథ్యంలో యూనియన్ బడ్జెట్ 2024-25 రూపాంతరం చెందిందన్నారు. 11 లక్షల కోట్ల మూలధన వ్యయం ప్రకటన, వివిధ ముఖ్యమైన ప్రాజెక్టులు, కేటాయింపుల ద్వారా భారతదేశ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి ప్రభుత్వ నిబద్ధతను సూచిస్తుందని తెలిపారు. ఇది నిస్సందేహంగా సిమెంట్, ఇతర నిర్మాణ సామగ్రికి డిమాండ్‌ను పెంచుతుందన్నారు. ఈ సందర్భంగా సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎంఏ) వైస్ ప్రెసిడెంట్, జేఎస్డబ్ల్యు సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పార్థ్ జిందాల్ మాట్లాడుతూ బడ్జెట్ ఒక బలమైన, స్థితిస్థాపక ఆర్థిక వ్యవస్థకు మార్గం సుగమం చేస్తుందన్నారు. ఇది సమానమైన, స్థిరమైన వృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఉపాధి, నైపుణ్యం, పట్టణాభివృద్ధిపై దాని దృష్టి సమ్మిళిత వృద్ధికి ఒక ముఖ్యమైన అడుగు అన్నారు. స్కిల్లింగ్, ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్‌లకు ప్రాధాన్యతనిస్తూ.. ప్రధానమంత్రి ప్యాకేజీ, శ్రామిక శక్తి సామర్థ్యాలను మరింత మెరుగుపరచడమే కాకుండా సిమెంట్ రంగంలో కొత్త ఉద్యోగావకాశాలను కూడా సృష్టిస్తుందని తెలిపారు. ఉపాధి కల్పనలో సిమెంట్ పరిశ్రమ ప్రధాన దోహదకారి అన్నారు. సిమెంట్ పరిశ్రమ ఈ బడ్జెట్‌ను స్వాగతిస్తుందన్నారు.



## క్యాన్సర్ ఆసుపత్రి రోగుల సహాయకులకు అన్నదానం చేసిన డా.ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్)



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టి.ఎన్.జి.వోస్ కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్ ) ఆధ్వర్యంలో మంగళవారం రెడ్‌హిల్స్‌లోని మెహదీ నవాబ్‌జంగ్ ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సహాయకులకు టి.ఎన్.జి.వోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్,కొత్తగూడెం అధ్యక్షులు రామారావుల సమక్షంలో సుమారు 600 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమంను ముజీబ్‌హుస్సేనీ నిర్వహించారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ అన్ని దానాలకెల్ల అన్నదానం ఎంతో గొప్పదని,ప్రతి నెల పేదలకు అన్నదానం చేయడం,దేవుడు ముజీబ్‌హుస్సేనీకి ఇచ్చిన గొప్ప వరమన్నారు. ఇంత చక్కటి వాతావరణంలో కీర్తిశేషులైన ముజీబ్‌హుస్సేనీ తల్లిదండ్రుల పేరిట ప్రతి నెల సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, జిల్లా నాయకులు కె.ఆర్.రాజ్‌కుమార్,హరిబాబు,వైదిక్,శ్రీధర్‌నాయుడు,ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్,ఆసుపత్రి యూనిట్ ప్రతినిధులు శివకుమార్,శేఖర్,పబ్లిక్ గార్డెన్ అధ్యక్షులు మహ్మద్ మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# టీజేఏ సమావేశం..




ముషీరాబాద్ /రవీంద్రభారతి మేజర్ న్యూస్ : హైదరాబాద్, జూలై 23 సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం అని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి మినీ ఆడిటోరియంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ(టీజేఏ) 10వ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర టీజేఏ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్ సారథ్యంలో టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు అధ్యక్షతన జరిగింది. ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రకాష్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు టీడీపీ అధికార ప్రతినిధి డాక్టర్. ఏ ఎస్ రావు కేక్ కట్ చేసి టిజేఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. బిజెపి అధికార ప్రతినిధి మాట్లాడుతూ..టీజేఏ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా శుభకాంక్షలు తెలిపారు. జర్నలిస్ట్ యూనియన్ లు సంఘటితంగా ఉంటే సమస్యలను అధిగమించవచ్చున్నారు. జర్నలిస్టులు పార్టీలకు, కులాలకు మతాలకు అతీతంగా ప్రజా సంక్షేమం కోసం పాటు పడాలన్నారు. జర్నలిస్ట్ ల సమస్యలను బీజేపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. అనంతరం టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్. ఎఎస్ రావు మాట్లాడుతూ..జర్నలిస్ట్ ల సంక్షేమానికి టీడీపీ చేయూత నిస్తుందన్నారు. టీజేఏ యూనియన్ 10ఏళ్ల ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. జర్నలిస్ట్ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరి పై బాధ్యత ఎక్కువ ఉంటుందని, ఎన్నో వత్తిళ్ళు ఉంటాయన్నారు. జాతీయ స్థాయిలో ఉన్న ఎన్ యు జె(ఐ)కి టీజేఏ అనుబంధంగా ఉందని, టీజేఏ యూనియన్ అభివృద్ధికి తన వంతు కృషి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టీజేఏ, ఆంధ్రప్రదేశ్ లో జాప్ యూనియన్ అభివృద్ధికి ఫౌండర్ అయిన ఉప్పల లక్ష్మణ్ కృషి అభినందనీయం అన్నారు. అనంతరం ఎన్ యు జె(ఐ) కార్యదర్శి వి.రాజేందర్ నాథ్ మాట్లాడుతూ..జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం టీజేఏ కృషి అభినందనీయం అన్నారు. జర్నలిస్ట్ రైల్వే రాయితీ పాస్ ల కోసం ఎన్ యు జె(ఐ) తన ప్రయత్నం చేస్తుందన్నారు. రైల్వే రాయితీ పాస్, కోసం ఇటీవలే ఏపీ సంబంధిత కేంద్ర మంత్రికి వినతి పత్రం అందించిన విషయం గుర్తు చేశారు. టీజేఏ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ...జర్నలిస్ట్ లకు రాష్ట్ర ప్రభుత్వం సొసైటీ ల ద్వారా ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని, టీజేఏ ద్వారా ఏర్పాటు అయిన మహాత్మ గాంధీ జర్నలిస్ట్ మిచ్వల్లి ఎయిడెడ్ హౌసింగ్ కో ఆపేరేటివ్ సొసైటీ కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. ఈసారి టీజేఏ కు అన్ని రాష్ట్ర జర్నలిస్ట్ కమిటీల్లో సభ్యత్వం కోసం సమాచార శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం ఇవ్వగా, సానుకూల స్పందన లభించిందన్నారు. జర్నలిస్ట్ ల సమస్యల పై టీజేఏ ఎప్పుడు ముందు ఉంటుందన్నారు. టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణారావు మాట్లాడుతూ...ఎన్ యు జె(ఐ)కి అనుబంధంగా ఉన్న టీజేఏ రాష్ట్రంలో జర్నలిస్ట్ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పంధిస్తుందన్నారు. త్వరలో టీజేఏ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కొత్త కమిటీలు పూర్తి చేస్తాం అన్నారు. త్వరలో టీజేఏ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తాం అన్నారు. ఎన్ యు జె (ఐ) సభ్యులు దన్నారపు రాజాలింగం మాట్లాడుతూ..జర్నలిస్ట్ ల సంక్షేమం కె9సామ్ టీజేఏ కృషి అభినందనీయం అన్నారు. టీజేఏ అభివృద్ధికి ఫౌండర్ అయిన ఉప్పల లక్ష్మణ్ కృషి అభినందనీయం అన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవ సభలో ప్రముఖ పాత్రికేయులు వాసుదేవరావు, బకార్ మీర్జా, సరితా, యూనియన్ ప్రతినిధులు అబ్దుల్ సత్తార్, సంపత్ , ఖాసీం, ఖాలీళ్ అహమ్మద్, గౌరీ, రాజు, నసీర్ ఖాద్రి, అరిఫ్, ఆసీఫ్, నాగేశ్వర్ రావు, డేవిడ్ జేమ్స్, కుమారస్వామి, యాదయ్య, సురేష్ తో పాటు దాదాపు 150మంది జర్నలిస్టులు, ఉర్దూ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఉత్కంఠభరిత ఫైనల్‌తో ముగిసిన 'హైదరాబాద్ సూపర్ లీగ్ సబ్ జూనియర్' సీజన్ 2

**-లియో 11 వేదికగా జూన్ 9 నుండి జూలై 21 వరకు పోరాడిన 8 జట్లు -ఫైనల్స్‌లో వారియర్స్ ఎఫ్‌సి 1-0 స్వల్ప ఆధిక్యంతో విజయం**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సి ఆధ్వర్యంలోని 'హైదరాబాద్ సూపర్ లీగ్ సబ్ జూనియర్ సీజన్ 2' ఉత్తేజకరమైన సీజన్‌తో ముగించింది. లియో 11 వేదికగా జూన్ 9 నుండి జూలై 21 వరకు ఎనిమిది జట్లు 7-ఎ-సైడ్ ఫార్మాట్‌లో ఉత్కంఠభరితమైన పోటీని కొనసాగించాయి. ఈ సీజన్ స్థానికంగా ఫుట్‌బాల్ ఔత్సాహికులను విశేషంగా ఆకర్షించింది.
మహ్మద్ అమన్ ఆలం ఆధ్వర్యంలోని వారియర్స్ ఎఫ్‌సి ప్రదర్శించిన ఉత్కంఠ పోరుతో ఛాంపియన్‌గా అవతరించడంతో హైదరాబాద్ సూపర్ లీగ్ సబ్ జూనియర్ సీజన్ 2 ఘనంగా ముగిసింది. ఫైనల్స్‌లో వారియర్స్ ఎఫ్‌సి 1-0 స్వల్ప ఆధిక్యంతో తమ విజయాన్ని ఖాయం చేసుకుంది. కషీఫ్ చేసిన నిర్ణయాత్మక గోల్ మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచింది.
హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ లీగ్ ఉత్కంఠభరితమైన వినోదాన్ని అందించడమే కాకుండా ఫుట్‌బాల్‌లో యువత ఆసక్తి-అభివృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా లీగ్ దాని ప్రభావ కార్యక్రమాలలో భాగంగా తెలంగాణలో యువతకు ఫుట్‌బాల్ అవకాశాలను మరింత పెంచడానికి శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సితో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకుంది. ఈ ప్రాంతంలో ఫుట్‌బాల్ యొక్క సమగ్ర అభివృద్ధి, ప్రతిభను పెంపొందించడమే కాకుండా అన్ని స్థాయిలలో క్రీడను ప్రోత్సహించడంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా ముందుచూపుతో హైదరాబాద్ సూపర్ లీగ్ శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సితో దీర్ఘకాలిక సహకారాన్ని కలిగి ఉంది. హైదరాబాద్ సూపర్ లీగ్ వ్యవస్థాపకుడు, హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ సి. ఈ ఓ అయినటువంటి మొహమ్మద్ ఫైజ్ ఖాన్ ఆధ్వర్యంలో లీగ్‌కు ప్రోత్సాహకరమైన మద్దతు లభించింది. అదనంగా.., శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సి, డెకాథ్లాన్, ఇండియా ఖేలో ఫుట్‌బాల్‌కు చెందిన ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఫుట్‌బాల్ కమ్యూనిటీలో 'హైదరాబాద్ సూపర్ లీగ్' ప్రాముఖ్యత మరింతగా పెరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# యువత, మహిళలు, రైతులకు పెద్దపీట

**- ఈ బడ్జెట్ స్థిరమైన వృద్ధికి సూచిక - పెగా సిస్టమ్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ప్లాట్‌ఫారమ్ ఇంజనీరింగ్, సైట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య**



హైదరాబాద్, మేజర్ న్యూస్:కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో యువత, మహిళలు, రైతులకు పెద్దపీట వేశారని పెగా సిస్టమ్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ప్లాట్‌ఫారమ్ ఇంజనీరింగ్, సైట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య తెలిపారు. ఈ బడ్జెట్ స్థిరమైన వృద్ధికి సూచిక అన్నారు. సామాజిక పురోగతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ కేవలం సంఖ్యలకు సంబంధించినది మాత్రమే కాదని, అభివృద్ధికి వేదికను నిర్దేశించే వ్యక్తుల సామర్థ్యాలకు సంబంధించినదని తెలిపారు. ఉత్పాదకతను పెంచడానికి, మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడటానికి రూపొందించబడిందని వివరించారు. సామాజిక న్యాయం, ఆవిష్కరణలలో పురోగతులు, తదుపరి తరం సంస్కరణలు, ఇతర కీలక ఆర్థిక స్తంభాలలో భారతదేశం స్థిరమైన వృద్ధికి ఈ బడ్జెట్ ఒక బలమైన పునాదిని వేస్తుందన్నారు. పబ్లిక్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భారీ పెట్టుబడులతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు ఉజ్వల భవిష్యత్తును అందించడం దీని లక్ష్యమన్నారు. కొత్తగా మూడు లక్షల కోట్ల పథకం ప్రవేశపెట్టారన్నారు. ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల రుణాలు ఇవ్వనున్నారని తెలిపారు. 20 లక్షల మంది యువకులకు నైపుణ్యం అభివృద్ధి చేయనున్నారన్నారు. కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్‌లను అందించే ప్రణాళికలు ఉన్నాయన్నారు. విజన్ 2047కి అద్భుతమైన మార్గాన్ని సృష్టించడం ద్వారా యువత నైపుణ్యాభివృద్ధి, శ్రామిక శక్తిలో అగ్రగామిగా భారతదేశాన్ని ప్రపంచ పటంలో ఉంచడానికి ఈ బడ్జెట్‌లో చొరవ చూపబడిందని తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్లో ఉద్యమకారులకు స్థానం కల్పించాలి : తొలి,మలి దశ తెలంగాణ ఉద్యమకారుల విజ్ఞప్తి

హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ తొలి ,మలి దశ ఉద్యమకారుల కోసం బడ్జెట్లో కేటాయింపులు జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ సమరయోధుల విస్తృత కమిటీని అధికారికంగా ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు గుర్తింపు పత్రాలు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టో హామీలో భాగంగా ఉద్యమకారులకు ఇస్తానన్న 250 గజాల ఇంటి స్థలం తో పాటు నాలుగు గదుల ఇంటిని నిర్మించి ఇవ్వాలనీ, ప్రతి నెల రూ. 30 వేల గౌరవ వేతనాన్ని పెన్షన్ గా ఇవ్వాలని తెలిపారు. ఉచిత బస్సు పాస్, ఆరోగ్య భీమాను రూ. 20 లక్షల వరకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగాల భక్తిలో ఉద్యమకారుల కుటుంబాలకు ఐదు శాతం రిజర్వేషన్లు ఉండాలని, ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత వీరికే ఇవ్వాలని కోరారు. అమరవీరుల స్మృతి వనం 100 ఎకరాలలో ఏర్పాటుచేసి ఉద్యమకారుల



ఆకాంక్షలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు సుల్తాన్ యాదగిరి, రంగారెడ్డి ,కే సి ఎస్ ప్రసాద్, రామిరెడ్డి ఎం వెంకటస్వామి, వెంకట్ నారాయణ, యాదగిరి, కాంపెల్లి సాయిలు, కొయ్యడ రాజేష్, కురుమయ్య, చంద్రశేఖర్, ప్రసాద్ ,సుజి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో క్యాన్సర్ మందులపై కస్టమ్స్ సుంకం మినహాయింపు

**- ఆరోగ్య సంరక్షణపై నిబద్ధతకు నిదర్శనం - క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ చైర్మన్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కే హరి ప్రసాద్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో క్యాన్సర్ మందులను కస్టమ్స్ సుంకం నుంచి మినహాయించారని క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ చైర్మన్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కే హరి ప్రసాద్ తెలిపారు. ఆరోగ్య సంరక్షణను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. అరుదైన వ్యాధులకు ఉపయోగించే ఆహారాలు, మందులకు కస్టమ్స్ సుంకం మినహాయింపు రోగులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు.
ఇతర జీవనశైలి వ్యాధులకు సంబంధించిన మందులు, వైద్య వినియోగ వస్తువులకు మరిన్ని మినహాయింపుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నామన్నారు. ఇది మరింత మందికి ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే హెల్త్‌కేర్ బడ్జెట్ కేటాయింపుల్లో పెరుగుదల అంతంత మాత్రమేనన్నారు. అందరికీ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సాధించడానికి ఉన్న అంతరాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఇంకా ఉందన్నారు.

# విద్యుత్ అధికారులతో కార్పొరేటర్ పర్యటన



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పతేనగర్ డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీలో నాలుగు స్తంభాలు వంగిపోయి పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు కార్పొరేటర్ సతీష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కార్పొరేటర్ సతీష్ గౌడ్ ఏడిఈ సూర్య ప్రకాష్, ఏఈ మౌనిక తో కలిసి నేతాజీ కాలనీలలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో పర్యటించారు. అత్యవసర వర్క్ కింద అనుమతి తీసుకొని నాలుగు స్తంభాలు త్వరగా వేయాల్సిందిగా అధికారులను కోరారు. అతి త్వరలో కరెంట్ స్తంభాలు వేస్తామని ఏడిఇ హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో నేతాజీ కాలనీ ప్రధాన కార్యదర్శి రాంనర్సయ్య, కృష్ణ చారి, స్వామి, ఎల్వి నాయుడు, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ, మారెమ్మ దేవాలయంలో విజయ రెడ్డి ప్రత్యేక పూజలు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బోనాల పండుగను పురస్కరించుకొని జూబ్లీహిల్స్ డివిజన్ దుర్గా భవాని నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ, మారెమ్మ దేవాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయ రెడ్డి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటుకాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ యాదవ్, బాబా, బస్తీ వాసులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గీతం స్కాలర్ వివేకానంద రాయంకికి పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వివేకానంద రాయంకి, డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఇంటర్వెల్- వాల్యూడ్ వేరియేషనల్ ప్రోగ్రామింగ్ ప్రాబ్లమ్స్ కు కొన్ని పరిష్కార విధానాల పై అధ్యయనం చేసి,సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. వివేకానంద సిద్ధాంత వ్యాసం నిర్దిష్ట తరగతి నిరామం, విలువ గల వైవిధ్య సాక్షిక ప్రోగ్రామింగ్ సమస్యలపరిష్కారానికి ఉద్దేశించిన వినూత్న పద్ధతులను అందిస్తుందన్నారు. రాయంకికి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హై-టెక్ పైప్స్ లిమిటెడ్ త్రైమాసికంలో అత్యధిక అమ్మకాల పరిమాణాన్ని సాధించింది

Hi-TECH
STEEL PIPES

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ స్టీల్ పైప్స్ కంపెనీలలో ఒకటైన హై-టెక్ పైప్స్ లిమిటెడ్ త్రైమాసికం లో తన చరిత్రలో అత్యధిక అమ్మకాలను సాధించినట్లు ప్రకటించింది. ఈ అద్భుతమైన మైలురాయి శ్రేష్ఠత, ఆవిష్కరణ మరియు కస్టమర్ సంతృప్తి పట్ల కంపెనీ నిబద్ధతకు నిదర్శనం అని సంస్థ ప్రతినిధులు తెలిపారు.
క్యూ 1 లో, హై-టెక్ పైప్స్ గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 1,22,155 ఎం. టి మొత్తం అమ్మకాల పరిమాణంతో 45% గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది మరియు క్యూ టు క్యూ లో 1,07,721 అమ్మకాల పరిమాణంతో పోలిస్తే క్యూ టు క్యూ 13% ఉంది. ఉత్పత్తి శ్రేణుల విస్తరణ, మెరుగైన మార్కెటింగ్ ప్రయత్నాలు మరియు ప్రాసెస్ ఆప్టిమైజేషన్‌లతో సహా కంపెనీ యొక్క వ్యూహాత్మక కార్యక్రమాలకు ఈ ఘనత ఆపాదించబడింది.
కార్యాచరణ పనితీరుపై వ్యాఖ్యానిస్తూ, హైటెక్ పైప్స్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అజయ్ కుమార్ బన్సల్ మాట్లాడుతూ, "ఈ ప్రధాన మైలురాయిని చేరుకున్నందుకు మేము సంతోషిస్తున్నాము, ఇది మా బృందం యొక్క అంకితభావం మరియు కృషిని ప్రదర్శిస్తుంది. నాణ్యత, కస్టమర్-సెంట్రిక్ విధానం మరియు నిరంతర మెరుగుదలపై మా దృష్టి ఈ రికార్డ్-బ్రేకింగ్ అమ్మకాల పరిమాణాన్ని సాధించడానికి మాకు సహాయపడింది. ఈ జోరు కొనసాగుతుందని, పరిశ్రమలో మా ఎదుగుదలకు మరియు విజయానికి దారితీస్తుందని మేము విశ్వసిస్తున్నాము. ఇంకా, మా అమ్మకాల పరిమాణానికి మా కొత్త తయారీ సౌకర్యం సనంద్ యూనిట్ %××% ఫేజ్ 1, గుజరాత్ అందించిన సహకారంతో మేము చాలా సంతోషిస్తున్నాము.

# నవదుర్గా రైస్ మిల్లులో ఆకస్మితిగా తనిఖీలు

## ప్రభుత్వానికి సుమారు రెండు కోట్ల రూపాయలు బకాయి

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పరిధిలోని అల్లాపూర్ శివారులో ఉన్న మన దుర్గా పారా బాయిల్డ్ రైస్ మిల్లులో మంగళవారం రెవిన్యూ పోలీసు పౌర సరఫరాల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. రైస్ మిల్లులో ఉన్న ధాన్యం నిల్వలను, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన డబ్బులను చెల్లించకపోవడంతో ఈ ఆకస్మిక తనిఖీలు జరిగాయి. అధికారులు జరిపిన తనిఖీలలో రైస్ మిల్లు నిర్వాహకులు తమ దగ్గర ఉండాల్సిన నిల్వల కన్నా 50వేల ధాన్యం బస్తాలు షార్టేజ్ ఉన్నట్టు చూపించారు. ఈ రైస్ మిల్లు ప్రభుత్వానికి సుమారు రెండు కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాల్సి ఉంది. ధాన్యం నిల్వలో తేడాలు కనిపించాయి. ప్రభుత్వానికి చెల్లించాల్సిన డబ్బులను ఎగ్గొట్టడానికి రైస్ మిల్లు నిర్వాహకులు షార్ట్ ఏజ్ సాకులు చెబుతున్నట్లు తెలిసింది. తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నవదుర్గ రైస్ మిల్లులో నిర్వహించిన తనిఖీలు ఉదయం మొదలుకొని సాయంత్రం వరకు కొనసాగాయి. ఈ తనిఖీలలో ఆర్డీవో తో పాటు స్థానిక మండల తాసిల్దార్ విజయలక్ష్మి డిప్యూటీ తహసిల్దారు ప్రభుదాస్ తూప్రాన్ సీఐ రంగా కష్ణ, ఎస్సై శివానందం, రెవిన్యూ



గిరిదారు నాగరాజు, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారు సాదిక్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకపోవడంతో రైస్ మిల్లులను తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తూప్రాన్ రెవిన్యూ డివిజన్ పరిధిలో నాలుగు రైస్ మిల్లులను తనిఖీ చేసినట్లు ఒకేరోజు అల్లాపూర్ శివారులోని నవదుర్గ రైస్ మిల్లు తోపాటు నార్సింగి వెల్దుర్తి మండలాల పరిధిలో ఉన్న నాలుగు రైస్ మిల్లులను తనిఖీ చేసినట్లు ఆర్డీవో పేర్కొన్నారు,

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీవో



మద్దూర్/మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాధుల పట్ల ఉండాలని పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో రామ్మోహన్ సూచించారు. మంగళవారం రేబర్తి గ్రామంలో ఎంపీడీవో రామ్మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ మాట్లాడుతూ వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాల చెట్టు మురుగునీరు నిలవకుండా చూసుకోవాలని మురికి నీటి నిల్వ ప్రదేశాల్లో దోమలు చేరి దోమ కాటు వలన డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు సోకి ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతారు అన్నారు. అనంతరం గ్రామంలోని వీధులలో వర్షపు నీరు నిలిచిన ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేసి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి గ్రామంలోని నర్సరీని అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మోహినిద్దీన్, హెల్త్ సబ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ స్టువర్ట్ సన్, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఆశా కార్యకర్తలు యశోద, కవిత, కనకలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ జ్యోతి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి

## మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు మాందాపురం గౌతమ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; వికలాంగులకు రిజర్వేషన్ అవసరం లేదని చెప్పే హక్కు ఆమెకు ఎక్కడిది.ఐఏఎస్ స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు మాందాపురం గౌతమ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 ఆర్పిడబ్ల్యు డి రాష్ట్ర కమిషన్కు వాట్సప్ ధర ఫిర్యాదు వికలాంగులను కించపరిచే విధంగా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సబర్వాల్ పై చర్య తీసుకోవాలని 2016 ఆర్పి డబ్ల్యూ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని ఎంపీఆర్డి తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది కేంద్ర ప్రభుత్వ సర్వీసులో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్ ఇవ్వాలన్న ట్విట్టర్ వేదికగా ప్రశ్నించడం ఆమె అవివేకానికి నిదర్శనం కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్టు తీర్పులు ఉన్నాయనే విషయం తెలియకుండా ఐఏఎస్ ఎలా



అయ్యారు ప్రతిభ ఎవరు సొత్తు కాదు రంగుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించిన స్మిత సబర్వాల్ వెంటనే వికలాంగులకు క్షమాపణ చెప్పాలి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాదగిరి నహీం ఎర్ర దాసు శివ కుమార్ శ్రామిక శ్రామిక మహిళ విభాగం గీత తదితరులు పాల్గొన్నారు

# పట్టణంలో ఘనంగా ఆషాడ మాస బోనాల పండగ



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఘనగా కాళికా హనుమాన్ మందిర్ సాగర్ నగర్ వారి ఆషాడ మాస బోనాలు స్థానిక కాళికా హనుమాన్ మందిర్నుండి బయలు దేరి గాంధీ చవక్ మీదుగా అమ్మవారి గుడిలో బోనాలు సమర్పించడం జరిగింది ఈ కార్యాక్రంలో మహిళలు మరియు స్థానిక కౌన్సిలర్ ఆకుల శివకుమార్, ఆలయ పూజారి మల్లికార్జున్, అనంత కిషన్,అశోక్ సాగర్, బక్కప సాగర్, శ్రీనివాస్ సాగర్, కళ్లెం సంగమేశ్వర్ రెడ్డి, రమేష్ సాగర్ అందరు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన

## – పాఠశాల సందర్శనలో కలెక్టర్ మను చౌదరి

బెజ్జంకి,సూర్యన్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని కలెక్టర్ మను చౌదరి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని పోతారం గ్రామంలో పునః ప్రారంభమైన ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ మను చౌదరి సందర్శించి పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై కలెక్టర్ గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.త్రాగు నీరు, మూత్రశాలలు,ప్రహర గోడ నిర్మాణం,విద్యుత్,గేట్ ఏర్పాటుచేయాలని కలెక్టర్ కు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.పాఠశాల మరమ్మత్తు పనులకు నివేదిక రూపొందించి అందజేయాలని పంచాయితీ రాజ్ శాఖ ఏఈ సమ్మయను కలెక్టర్ అధేశించారు.అనంతరం పాఠశాలలోని విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.పదాల కూర్పులో ప్రతిభ కనబరచిన




విద్యార్థులను అభినందించి పెన్నులు అందజేశారు.కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీఓ లక్ష్మప్ప,ఎంపీఓ విష్ణు వర్ధన్,పీఆర్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి,డీఈ మహేశ్,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ,ప్రత్యేకాధికారి రేణుకా,సెక్టోరియల్ అధికారి రామస్వామి,రంగనాథ్,పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్,జీవన్ రెడ్డి,మునీరుద్దీన్,గ్రామస్తులు తదితరులు హజరయ్యారు.

# సల్లంగా చూడుతల్లి జోగిపేటలో అంగరంగ వైభవంగా బోనాల ఊరేగింపు

## అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించిన కౌన్సిలర్లు

ఆందోల్ మేజర్ న్యూస్ : ఆషాడ మాసం పురస్కరించుకొని జోగిపేట పట్టణంలోని తూర్పు గౌని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కౌన్సిలర్ చిట్టిబాబు ఏర్పాటు చేసిన బోనాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. స్థానిక వార్డు పరిసర ప్రాంతంలో విద్యుత్ దీపాలతో అలంకరించి స్థానిక పోచమ్మ దేవాలయానికి రంగు రంగుల దీపాలతో అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. కాగా ఉదయం కాలనీ మహిళలు సంఘంలో ప్రతిష్టించిన అమ్మవారిని దర్శించుకుని అక్కడి నుండి బోనాల ఊరేగింపును గౌని చౌరస్తా మీదుగా, శ్రీ పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. మున్సిపాలిటీ కౌన్సిలర్లు డాకూరి శివశంకర్, చిట్టిబాబు లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సల్లంగా చూడాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు డప్పు



చప్పులతో పట్టణమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

